


# నవభూమి
## హైదరాబాద్
04 మే,2025 ఆదివారం|పేజీలు:8
www.epaper.navabhoomi.in


# రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనతో తెలంగాణకు ఏం సాధించారు

## ■ హరీష్‌రావు ప్రశ్నల వర్షం



**హైదరాబాద్-నవభూమి ప్రతినిధి, మే 3:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఇవాళ(శనివారం) ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటుందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా %వీ+చీ=జు+టా% (నరేగా) పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

పత్తి కొనుగోళ్లలో భారీ కుంభకోణం:పెద్ది సుదర్శన్ రెడ్డి

పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తం ఉందని విమర్శించారు. రైతులు క్వింటాకు రూ.2వేలు నష్టపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం నాడు మీడియాతో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రైతు దగ్గర క్వింటాల్ పత్తిని రూ.5వేలకు కొనుగోలు చేసి... బ్రోకర్లు రూ.7 వేలకు పైగా దండుకున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. సీసీఐ, మార్కెటింగ్ అధికారులు పత్తి రైతులను మోసం చేశారని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లను సీసీఐ ఆలస్యం చేయటంతోనే.. రైతులు నష్టపోయారని చెప్పారు. కేవలం 20శాతం మంది రైతులే సీసీఐకు పంటను అమ్ముకున్నారని అన్నారు. మిగిలిన పంటను కాంగ్రెస్ నేతలు సిండికేట్‌గా ఏర్పడి.. సీసీఐకు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు. దీపావళి సందర్భంగా.. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో సీసీఐ అధికారులు, ట్రేడర్ల మధ్య జరిగిన రహస్య సమావేశంలో ఈ కుంభకోణానికి బీజం పడిందని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం కీలక ప్రకటన



**హైదరాబాద్-నవభూమి ప్రతినిధి, మే 3:** పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇవాళ(శనివారం) సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.

# అందగత్తెలు వచ్చేస్తున్నారు!



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల సుందరీ మణులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. కెనడా నుంచి శనివారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మిస్ కెనడా క్యాథరన్ మోరిసన్‌కు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు ఘనస్వాగతం పలికారు. యువతులు సంప్రదాయ నృత్యాలు చేస్తుండగా.. తెలంగాణ సంప్రదాయం ప్రకారం హారతి పట్టి, నుదుటన బొట్టుపెట్టి, మెడలో పూలమాల వేసి ఆమెను ఆహ్వానించారు. అనంతరం ఆమెను ఆతిథ్యం ఇచ్చే హోటల్‌కు తీసుకువెళ్లారు. ఇప్పటికే మిస్‌వరల్డ్ సంస్థ సీఈవో, చైర్‌పర్సన్ మిస్ జూలియా ఎవెలిన్ మోర్లీ, మిస్‌వరల్డ్ ప్రతినిధి మిస్ కెర్రి హైదరాబాద్ చేరుకోగా.. ఆది, సోమవారాల్లో 120 దేశాల నుంచి పోటీదారులు, ప్రతినిధులు రానున్నారు. ప్రపంచ స్థాయి సదుపాయాలు, సాంకేతికత, నిపుణులైన వైద్యులు, ఉన్నత ప్రమాణాలతో వైద్య చికిత్సలను అందిస్తూ గుర్తింపు పొందిన తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ప్రపంచానికి పరిచయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# శిల్ప లేఔట్ ఫ్లైఓవర్ పనుల పరిశీలన

## ■ మల్కం చెరువులోకి వరద నీటికి అడ్డుకట్ట
## ■ జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మే 3:** శిల్ప లేఔట్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ భోర?డే హేమంత్ సహదేవరావ్ శనివారం పరిశీలించారు. గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు జరుగుతున్న ఫేజ్-2 శిల్పా లేఔట్ ఫ్లైఓవర్ పనుల పురోగతిని సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను గ్రేటర్ కమిషనర్ ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత సర్వీస్ రోడ్డు పూర్తవుతుందని ప్రాజెక్ట్ ఇంజనీర్లు కమిషనర్ కు తెలియజేశారు. హెచ్-సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా ఖాజాగూడ జంక్షన్‌లోని ప్రతిపాదిత ఫ్లైఓవర్, అండర్‌పాస్ స్థలాన్ని కూడా కమిషనర్ సందర్శించారు. మల్కం చెరువు వద్ద పారిశుద్ధ్య సమస్య, వీధి కుక్కల బెడద గురించి వాకర్లు ఫిర్యాదు చేశారు. ప్రతిస్పందించిన కమిషనర్ సమస్యలను పరిష్కరించాలని, ప్రజల భద్రత, సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. చెరువులోకి వర్షపు నీరు ఎలా వస్తుందో ఆయన ఆరా తీశారు. దుర్గం చెరువు, సమీప నివాస ప్రాంతాల నుండి నీరు వస్తున్నట్లు అధికారులు వివరించారు. మల్కం చెరువులోకి వర్షపు నీరు రాకుండా నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రేటర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, జోనల్ ఎస్ఈ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్కాములు చేసిన వారిని వదలం

## మంత్రి సీతక్క మాస్ వార్నింగ్



**హైదరాబాద్-నవభూమి ప్రతినిధి, మే 3:** గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఇవాళ(శనివారం) కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నంగా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

బడుగు బలహీనవర్గాలకు చెందిన నేత దామోదర సంజీవయ్య అని టీపీసీసీ మాజీ చీఫ్ వీ. హనుమంతురావు కొనియాడారు. శనివారం నాడు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మే 7వ తేదీన దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడానికి పార్టీ ముఖ్య నేతలు అంతా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహా ఆవిష్కరణ కోసం అదే రోజు వారి గ్రామానికి వెళ్తున్నానని తెలిపారు. సొంత ఇల్లు లేని ఏకైక ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో బలహీన వర్గాల కోసం దామోదర సంజీవయ్య ఎనలేని కృషి చేశారని ఉద్ఘాటించారు. నెక్లెస్ రోడ్డులో ఉన్న సంజీవయ్య విగ్రహానికి నివాళులు అర్పించడానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు భారీగా హాజరుకావాలని హనుమంతురావు కోరారు

# మచ్చ బొల్లారం డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా: కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 3:** జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తామని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు . శనివారం 133 మచ్చ బొల్లారం డివిజన్ లోని లక్ష్మమ్మ ఎన్క్లేవ్ లో 50 లక్షల వ్యయంతో కూడిన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ జితేంద్రనాథ్ ఆయన మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్ది మౌలిక వసతులను కల్పించుట తన కర్తవ్యం అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వంశీకృష్ణ ఉమామహేశ్వర కిషన్ గౌడ్ రాజేశం ఆచార్య సంతోష్ రెడ్డి సందీప్ రెడ్డి అక్షయ్ కుమార్ ప్రతాప్ భవాని ప్రసాద్ స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి శ్రీశైలం యాదవ్ వెంకటేష్ బాల్ రెడ్డి ఆనంద్ దేవేందర్ కవిత శకుంతల నాయుడు తదితరులు పాల్గొన్నారు

# బైబిల్ ఒక క్రమశిక్షణ

## మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, మే 3:** బైబిల్ ప్రతి ఒక్కరికి ఒక క్రమశిక్షణ లాంటిదని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు . శనివారం మచ్చ బొల్లారంలోని బెతెస్త ప్రార్థన మందిరంలో వెకేషన్ బైబిల్ స్కూల్ వేసవికాలంలో చిన్నారులకు బైబిల్ స్కూల్ ను పాస్టర్ ప్రవీణ్ నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరైన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్ అనిల్ కిషోర్ లక్ష్మణ్ యాదవ్ శోభన్ లియోనార్డ్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు, టీచర్లు, విద్యార్థులు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్ మున్సిపల్ పరిధిలో మచ్చ బొల్లారం క్రాసింగ్ వద్ద ఆర్‌యుబి నిర్మాణం

- కొత్తబస్తీ వారధినీటి సమస్య పరిష్కారానికి కృషి
- మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మే 3:** అల్వాల్ లో రైల్వే ట్రాక్ వద్ద ట్రాఫిక్ సమస్య మురుగు వరద నీటి సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు . శనివారం రైల్వే ఉన్నత అధికారులు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో మల్కాజ్‌గిరి నియోజకవర్గం లోని రైల్వే సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.మచ్చ బొల్లారం డివిజన్ జనప్రియ వద్దగల అదనపు ఆర్ యు బి నిర్మాణం కొరకు పరిశీలించి మంజూరైన పనులు జూలై లో పనులు ప్రారంభిస్తామని రైల్వే అధికారులు తెలిపారు. అదేవిధంగా బొల్లారం రైల్వే బజార్ వద్ద గల కొత్త బస్తీ సమీపంలోని రైల్వే టన్నెల్ నీరు వెళ్లే మార్గం ఇరుకుగా ఉండటంతో వర్షాకాలంలో నీటి ప్రవాహం ఎక్కువ ఉండటంతో లోతట్టు ప్రదేశంలో ఉన్న ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానిక పేద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైల్వే టెనల్ మార్గాన్ని వెడల్పు చేస్తున్నారు అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఏడిఆర్ఎం రెహమాన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అనిరుద్ పవర్, శశాంక్ నామ్‌దేవ్, అరుణ్ శర్మ, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ లు సురేష్ ,పవన్, నాగలింగబాబు, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్ అనిల్ కిషోర్, లక్ష్మణ్ యాదవ్ శోభన్, పవన్, శరణగిరి, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, సురేష్, రైల్వే అధికారులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక కాలనీవాసులు ఉన్నారు

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు





**అల్వాల్ నవభూమి ప్రతినిధి, మే 3 :** అల్వాల్ పట్టణ పరిధి, సాయి సూర్య ఎన్క్లేవ్ ఫేస్ 2, మురళీకృష్ణ కాలనీలో (ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు లప్పం గోదాం సమీపంలో) ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి సమేత నాగరేశ్వర స్వామి దేవస్థాన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిది సాయి సూర్య ఎంక్లేవ్ ఫేస్ 2, మురలీకృష్ణ కాలనీలో ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సమేత నాగరేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం అంకురార్పణ కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ నెల 4వ తేదీ ఆదివారం నుంచి 8వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించ తలపెట్టినామని తెలిపారు. ఆదివారం 4వ తేదీ, గణపతి పూజ, వైదిక పుణ్యాహ వచనం, శత చండీయాగం ప్రారంభం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, 5వ తేదీ సోమవారం జలాధివాస ఉత్తపన, ప్రాతకాల పూజ, విగ్రహ శోభాయాత్ర, తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. 6వ తేదీ మంగళవారం దాన్యాదివాస ఉత్తపన ప్రాతకాల పూజ, స్థాపిత దేవత మూలమంత్ర ఆహ్వానములు, చండీ హెూమములు తదితర కార్యక్రమాలు జరుగుతాయని, 7వ తేదీ బుధవారం నిత్య బలి ప్రధానం, విగ్రహాలకు అభిషేకం వాసవి మాత జయంతోత్సవంలో జరుగునని, 8వ తేదీ గురువారం శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీమత్ పరమాంస పరివ్రాజకాచార్య, అనంత శ్రీ విభూషిత శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి వారి దివ్య కరకమలములచే స్థిర యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట కళాన్యాసం, ప్రధాన కాలష పూజ, మహా పూర్ణహుతి, మహా కుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ట తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాలకు ప్రముఖులు హాజరవుతారని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై భగవంతుని దర్శించుకుని, ఇట్టి పుణ్య కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను ఆదరించండి

- జెడ్‌పిహెచ్‌ఎస్ మోద్గుల గూడెం హెచ్‌ఎం సత్యనారాయణ చారి

**మహబూబాబాద్ టౌన్ మే 03, నవభూమి ప్రతినిధి:** ప్రజలారా ప్రభుత్వ పాఠశాలలను ఆదరించండని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోద్గుల గూడెం ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణ చారి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు అన్ని సామాజిక వర్గాల పిల్లలకు సమాన విద్యా అవకాశాలు కల్పిస్తున్న ఏకైక సంస్థలని ఆయన వివరించారు. ఉచిత మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబ్, శనివారం ప్రత్యేక కార్యక్రమాలు, క్రీడా మైదానం, స్కాలర్షిప్‌లు, ఉచిత వైద్య పరీక్షలు, ఐరన్ మాత్రల పంపిణీ, డ్రాయింగ్ బోధన, భాషలపై ప్రత్యేక దృష్టి, డిజిటల్ ప్యానల్ ద్వారా బోధన, బాలికలకు కరాటే శిక్షణ, పోటీ పరీక్షల శిక్షణ, క్షేత్ర పర్యటనల ద్వారా బోధన వంటి అనేక సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. 563 మార్కులతో కె. వేదావ్యాస్, బి. కళ్యాణి, 559 మార్కులతో బి. మాధురి, 555 మార్కులతో బి. విశాల్‌తో పాటు ఇతర విద్యార్థులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నారని, ఇది ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుకుని పిల్లలను ఇక్కడ చేర్పించి భాగస్వాములవ్వాలని కోరారు



## డ్రైవింగ్ శిక్షణలో అన్ని రకాల మేలుకువలు నేర్చుకోవాలి

### అల్వాల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు








**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 3:** వివిధ రకాలైన డ్రైవింగ్ స్కూల్ లలో నూతనంగా శిక్షణ పొందుతున్న వారు అన్ని రకాల మెళుకువలు నేర్చుకోవాలని అల్వాల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు చెప్పారు. శనివారం కొంపల్లి లో లైసెన్స్ ల కోసం వచ్చిన వారితో సమావేశం ఏర్పాటు చేశారు . శిక్షణ కాలంలోనే అన్ని రకాల మేలుకోలు నేర్చుకోవాలని మరియు జాగ్రత్తలు తీసుకోవాలని శిక్షణ పొందుతున్న వారికి సూచించారు. శిక్షణ టైంలో డబ్బుల కోసం కాకుండా ప్రతి ఒక్కరికి వాహన ప్రయాణానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తప్పకుండా చెప్పాలని డ్రైవింగ్ స్కూల్ యజమానులకు కూడా చెప్పారు. వారు ముందుగానే తీసుకున్న లర్నింగ్ లైసెన్స్ లను తనిఖీలు చేశారు. ఎలాంటి చిన్నపాటి అజాగ్రత్తగా ఉన్న భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాటిని ముందుగానే గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ సి నాగరాజు కోరారు . ఈ సందర్భంగా వాహనాలను కూడా తనిఖీ చేశారు

## కాలనీలలో సెల్ టవర్లకు అనుమతినివ్వద్దు

### మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరిన కాలనీ వాసులు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 3:** అల్వాల్ డివిజన్ ఇంద్రనగర్ కాలనీలో సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వొద్దని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రత్యేక చొరవతో జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు తెలియజేసి సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు రాకుండా కృషి చేసినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు

## కంటోన్మెంట్‌లోని బస్తీల వారిగా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తాం

- కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భాను కా నర్మద
- మౌలిక సదుపాయాలు కల్పనకు తమ వంతు కృషి చేస్తాం
- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మే 3:** కంటోన్మెంట్లో పాత బస్తీలు కాలనీలలో, బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద చెప్పారు . శనివారం కంటోన్మెంట్ నాలుగో వార్డ్ పరిధిలోని గాంధీ కాలనీలో 26 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ సిమెంటు రోడ్డు వెయ్యటానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం చేస్తున్న పనులను అందర్నీ కలుపుకొని పోతామని కంటోన్మెంట్ పరిధిలో ప్రతి సమస్యకు పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని బానక నర్మద చెప్పారు . కంటోన్మెంట్ బోర్డు పరిధిలో చాలా సమస్యలు ఉన్నాయని మిలిటరీ అధికారుల అధికారులతో ఎదుర్కోవాల్సిన సమస్యలు మరిన్ని ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీ గణేష్ చెప్పారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు బాలకా మల్లికార్జున్, బస్తి నాయకులు ఇతర పాల్గొన్నారు

ఈ సందర్భంగా గాంధీ కాలనీ కమిటీ తరఫున భానుకా నర్మద , ఎమ్మెల్యే శ్రీ గణేష్‌లను ఘనంగా సన్మానించారు

## ఏటీఎంల నుండి కొత్త తరహా, సెలవు దినాలలో దొంగతనాలు

- తెలుగులోకి విత్డ్రాల్ మెషిన్‌కు టేపు వేసి డబ్బుని కాజేసే కొత్త తరహా దొంగతనం





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మే 3:** ఏటీఎం మిషన్ల లో విత్ డ్రాల్ గోల్మాల్ ద్వారా ఏటీఎం కార్డు వినియోగదారులను మోసం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి 75 వేల నగదును రెండు సెల్ఫోన్లో ఒక కారును స్వాధీనం చేసుకున్న సంఘటన తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తిరుమలగిరి ఏసీబీ రమేష్ కథనం ప్రకారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్టీ ఏ కార్యాలయం వద్ద ఉన్న తిరుమలగిరి ఎస్బిఐ ఎటిఎం లో ఓ వ్యక్తి అమౌంట్ డ్రా చేసిన డబ్బులు రాకున్నా విత్ డ్రా అయ్యాయని వచ్చిన మెసేజ్ పై మరునాడు ఎస్బిఐ లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయాన్ని సీరియస్గా తీసుకున్న బ్యాంకు సిబ్బంది జరిగిన విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించేందుకు సాంకేతిక ఆధారాలు సేకరించారు.

ఈ విషయమై తిరుమలగిరి పిఎస్ లో ఫిర్యాదు చేశారు తిరుమలగిరి సీఐ కేసును సీరియస్గా తీసుకొని అన్ని రకాలుగా పరిశీలించి నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసిపి గుజ్జా రమేష్ కేసు పూర్వపరాళను తెలిపారు. యూపీ రాష్ట్రానికి చెందిన అతిక్ అహ్మద్, మహమ్మద్ డానిష్ ఇద్దరు స్నేహితులు బాంబేలో క్యాబ్



డ్రైవర్లుగా పనిచేసే వీరు ఇటీవల నగరానికి వచ్చి తిరుమలగిరి లోని ఎస్బిఐ ఎటిఎం మిషన్ నుండి డబ్బు వచ్చే ప్రాంతంలో టేపు వేసి కొద్ది దూరంలో కారులో కూర్చుని వచ్చే పోయే వారిని గమనిస్తూ ఉండేవారు ఈ దశలో ఏటీఎం నుండి విత్డ్రాల్ చేసిన వారికి డబ్బులు రాకపోవడంతో టెక్నికల్ ఇష్యూ అని వెళ్లిపోవడం జరుగుతుండేది ఆ వెంటనే వీరి లోపలికి వెళ్లి ప్రతిసారి టేప్ తీయడం డబ్బులు తీసుకోవడం మళ్ళీ టైప్ చేయడం ఇలా దాదాపు 12 మంది నుండి 90 వేల పైగా నగదును తస్కరించారు.

ఈ విషయాన్ని ఆధారాలు పూర్వకంగా గుర్తించి తిరుమలగిరి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వీరిపై గట్టిగా పెట్టారు.

చెన్నై వరకు ప్రయాణించిన వీరు తిరిగి ఇదే ప్రాంతం నుండి తిరిగి వస్తుండగా పోలీసులు మాటువేసి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుల నుండి కారు రెండు సెల్ ఫోన్లు 70 వేల రూపాయల నగదును స్వాధీనపరుచుకున్నారు.

# కాలనీ అభివృద్ధికి నూతన సంక్షేమ సంఘం పనిచేయాలి: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - మే 3 :(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి "మధురా నగర్" నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య సంక్షేమ సంఘాలు వారధిగా ఉండాలని, కాలనీ అభివృద్ధి దిశగా నూతన సంక్షేమ సంఘం పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు హేమంత్ రావు, ఉపాధ్యక్షులు మద్దయ్య, శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకయ్య, సంయుక్త సెక్రటరీ, కోశాధికారి కోటి రెడ్డి, సంయుక్త కోశాధికారి నవీన్ కుమార్, సభ్యులు వెంకట శాస్త్రి, అప్పల కె.ఆర్., పేరు భాషా షేక్, బి.రాజేశం, పి. చైతన్య, భరత్ కుమార్, జెవిపిస్, గోపీచంద్, సత్యబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి ప్రజల కోసం మే సన్న బియ్యం పథకం

## కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్





**కూకట్‌పల్లి, మే 03, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణలో పేద, మధ్యతరగతి ప్రజలకోసం మే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. బేగంపేట ప్రకాశ్‌నగర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విశాల్ సుదం కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. లబ్ధిదారులకు ఈ పథకాన్ని స్థానిక నేతలతో కలిసి అందించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మూడు కోట్ల మందికి సన్న బియ్యం అందించడాన్ని సాహసోపేత నిర్ణయమన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే రెండు గుర్రాలపై ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, కులగణన చేపట్టడం వంటి చర్యలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో టోచర్, నర్సింగ్ రావు, అరుణ్, పర్వేజ్, మోయిజ్, కరుణాకర్, బాల తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవం బీమిషన్ జెఈఈ/నీట్ 2026 ప్రారంభం

■ ఐపిఈ 2025లో 100% విజయం సాధించిన పేస్ ఐఐటి మెడికల్ చందానగర్‌లో విజయోత్సవం బీమిషన్ జె ఈ ఈ/నీట్ 2026 ప్రారంభం

**ఖైరతాబాద్ మే 3 (నవభూమి ప్రతినిధి)-** ఈ విజయాన్ని జరుపుకునేందుకు మరియు ముందున్న లక్ష్యాల గురించి చెప్పేందుకు విజయోత్సవ సభ (.సక్సెస్ మీట్ ) ను నిర్వహించారు. ఈ సందర్భంగా . మిషన్ జె ఈ ఈ / నీట్ 2026 కూడా ప్రారంభించారు.శ్రీ శంకర్ కస్తూరి, డైరెక్టర్, పేస్ ఐ ఐ టి %ఒ% మెడికల్ సంస్థ ఆవిర్భావ దినోత్సవం గురించి పూర్తిగా వివరించారు, నేడు హైదరాబాద్ పేక్ విద్యాసంస్థల డైరెక్టర్స్ శ్రీమతి హరిత కస్తూరి మరియు శ్రీమతి చరిత దిట్టకవి గారు మనందరి సమక్షంలో వారి ప్రస్థానాన్ని సుదీర్ఘమైన అనుభవాన్ని సభ సమావేశంలో పంచుకున్నారు.ఫౌండేషన్ బిల్డర్ ద్వారా విద్యార్థుల్లో మాథ్స్,ఫిజిక్స్ ,కెమిస్ట్రీ,అండ్ బయాలజీ, వంటి సబ్జక్ట్స్ పైన బలమైన పునాది వేసేందుకు సహాయపడుతుంది. ఒలింపియాడ్ జె ఈ ఈ,నీట్ లాంటి పరీక్షలకు ఇది మంచి ప్రిపరేషన్ అవుతుంది. మా ఫ్యాకల్టీ అందరూ అనుభవజ్ఞులు. క్లాస్‌రూమ్ ఆన్‌లైన్ తరగతులు రెండూ అందుబాటులో ఉన్నాయి. పేస్‌లో విద్యా విధాన సమాచారం:ప్రతి టాపిక్‌కి ప్రత్యేక టెస్టులు టి



డబ్లు టి ఎస్ సమగ్రమైన కాన్సెప్ట్స్‌తో పాఠ్యాంశము క్లియర్ అవుతుందముఖ్యమైన టెస్టులు (.ఎం టి ఎస్ ), క్యూమలేటివ్ పరీక్షలు జే ఈ ఈ నీట్ సిద్ధత కోసంవ్యక్తిగత .పెర్ఫార్మెన్స్ రివ్యూలు, ఫీడ్‌బ్యాక్ సెషన్లుడౌట్స్ క్లియర్ చేయడం కోసం ప్రత్యేక సెషన్లుడిసిప్లిన్‌తో కూడిన, ప్రోత్సహించే వాతావరణం పేస్ దోస్త్ (స్టూడెంట్ ట్రాకింగ్ సిస్టమ్), స్టే ఆప్(గేమిఫైడ్ లెర్నింగ్ యాప్) ద్వారా టెక్నాలజీ సపోర్ట్స్టేట్ టాప్ -5 ర్యాంకులు బి నిత్యా ( .ఎం పి సి ) - స్టేట్ 2వ ర్యాంక్ జె వైష్ణవి (.బై పీ సి ) - స్టేట్ 3 వ ర్యాంక్,మరియు ఇతర రాష్ట్ర ర్యాంకర్లు: ఏరోబా అహ్మద్ కురేషి (.బై పి సి ), ఎ కుషాల్ (. ఎం పి సి ), ఎం ఆదిత్య ప్రతీక్ ( . ఎం పి సి )

# మతం పేరుతో మారణహోమం సృష్టిస్తే సహించం

■ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరిక



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మే 3:** మతం పేరుతో మారణహోమం సృష్టిస్తే సహించబోమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. చేర్యాల మండలం లోని వెచగిరి గ్రామం ఎల్లాదాస్ నగర్ కు చెందిన దళిత యువకుడు అజయ్ ను కట్టెసి కొట్టి బట్టలు ఉప్పి ఊరేగించిన సంఘటన పై శనివారంనాడు విచారణ జరిపారు. ఈ సందర్భంగా అజయ్ పై దాడి వివరాలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. వెరె గ్రామానికి చెందిన బిజెపి,విహెచ్ పి,భజరంగ్ దళ్ నాయకులు అజయ్ పై దాడి చెసి జై శ్రీ రామ్ అంటు నినాదాలు చేస్తు బట్టలు విప్పి దాడి చెశారని వివరించారు.నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ చట్టాన్ని చేతుల్లో కి తీసుకొని దాడి చెస్తే సహించమన్నారు. ఇటివల కాలంలో కులం, మతం పేరుతో ఎస్సీ ఎస్టీ ల పై దాడులు చెస్తున్నారన్నారు.ఎస్సీ, ఎస్టీ లకు కమిషన్





అండగా వుంటదని భరోసా కల్పించారు. అజయ్ పై దాడి చేసిన నిందితులందరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని పోలీస్ కమిషనర్,ఎసిపి లను ఆదేశించారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దళితుల జోలికి వస్తే చూస్తూ ఉరుకొబొమని హెచ్చరించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత,ప్రజా సంఘాల నాయకులు కొరారు. ఈ కార్యక్రమం లో వివిధ సంఘాల నాయకులు అభినయ్,శ్రీ కాంత్,,బుట్టి సత్యనారాయణ, ప్రసాద్,పులి కల్పన,నరెష్, పులి కల్పన,ఎగొండ, వెణు,రాజలింగం,బైరి వెంకటెశం ,శేఖర్, తుమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు

# వృద్ధి-2025 రెండో రోజు విజయవంతం



**కూకట్‌పల్లి, మే 3, (నవభూమి ప్రతినిధి) :** వృద్ధి 2025 లో భాగంగా రెండవ రోజు నిర్వహించబడిన అన్ని ఫార్మల్ మరియు ఇన్‌ఫార్మల్ ఈవెంట్ల ఫైనల్ రౌండ్స్ ఎంతో ఉత్సాహంగా సాగాయి. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. 30 కాలేజీలకు చెందిన 200 మందికిపైగా విద్యార్థులు ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా టి-హబ్‌కి చెందిన శ్రీనివాస్, కంపెనీ సెక్రటరీ డా. అహలాద రావు, ఉద్యమశీలులు దీప్తి రెడ్డి మరియు డా. శరత్ చంద్ర ముఖ్య అతిథులుగా




హాజరై విద్యార్థులతో తమ అనుభవాలు పంచుకున్నారు. వారు ఇచ్చిన ప్రసంగాలు విద్యార్థులకు కొత్త దారులను చూపిస్తూ ప్రేరణ కలిగించాయి. కార్యక్రమ ముగింపులో ప్రిన్సిపాల్ డా. సిందూ మరియు వివిధ శాఖల ఫ్యాకల్టీ సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ విజయవంతమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తోడ్పడిన ప్రాయోజకులకు, నిర్వాహకులకు మరియు విద్యార్థి కోఆర్డినేటర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

# మోదీ ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం చారిత్రాత్మకమైనది

■ కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**కూకట్‌పల్లి, మే 03, (నవభూమి ప్రతినిధి) :** మోదీ ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం చారిత్రాత్మకమైనదని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణలో భాగంగా కుల గణన నిర్ణయమన్నారు. సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న ప్రత్యేకించి బీసీలకు సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి, దేశ సామాజిక బలాన్ని బలోపేతం చేసే దిశగా గొప్ప ముందడుగు అని అన్నారు.అధిక శాతం ఉన్న బీసీలకు పూర్తి న్యాయం చేకూరె అవకాశం ఉందన్నారు. చరిత్రలో చివరి సారిగా కుల గణన 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించిందని, అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు, గిరిజనుల గణన తప్ప, ఇతర కులాలపై అధికారిక గణన జరగలేదన్నారు. వాస్తవిక డేటా లేకపోవడం వల్ల అనేక దశాబ్దాలుగా ఓ బి సి లు సహా అనేక వర్గాలకు సరైన విధానాలు రూపొందించడంలో అంతరాయం ఏర్పడిందన్నారు. 94 ఏళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు, నిదర్శనమన్నారు. కుల గణనపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాల ద్వంద్వ వైఖరిని ప్రజలకు తెలియజేయడం అవసరమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరచుగా



కుల గణనను రాజకీయ నినాదంగా వాడిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి కుల గణన చేపట్టడంలో విఫలమైందన్నారు. 2010లో యుపిఎ హయాంలో కేవలం సర్వే మాత్రమే నిర్వహించి, సేకరించిన డేటాను పూర్తిగా విడుదల చేయలేదన్నారు. వాస్తవిక డేటా ఆధారంగా సంక్షేమ పథకాలు రూపొందించాలి, సామాజిక న్యాయం కల్పించాలన్నారు. కుల గణన ద్వారా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అవసరమైన వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం, వనరుల పంపిణీ జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసినట్టు అయోమయం, విభజన కలిగించే ప్రయత్నాలు బీజేపీ చేయదన్నారు. ఐక్యత, పారదర్శకత, అందరికీ అభివృద్ధే మా లక్ష్యమన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10% రిజర్వేషన్ అమలు చేసి, సామాజిక సమరసతను కాపాడిన ఘనత మోదీ ప్రభుత్వనిదేనని అన్నారు. ఇది వెనుకబడిన వర్గాలను శక్తివంతం చేస్తుందని, దేశ సామాజిక, ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వార్థం, నిర్లక్ష్యాన్ని ప్రజలకు బహిర్గతం చేస్తుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలూ దేశ నిర్మాణ దృక్పథంతో ఈ నిర్ణయానికి మద్దతివ్వాలని కోరారు

# నాగారం మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీకి పాలాభిషేకం

## నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం,మే 3,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపల్ బీజేపీ శాఖ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న జాతీయ జనగణన, కులగణన (కాస్ట్ సెన్సస్)ను స్వాగతిస్తూ భారత ప్రధాని నరేంద్ర మోదీ కి ఘనంగా పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనగణనతో పాటు కులగణన ఆర్డినెన్స్‌ను కేంద్ర కాబినెట్ ఆమోదించిన నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ కి పాలాభిషేకం చేయడం గర్వ కారణమన్నారు. ప్రజల అభిప్రాయాలను, పరిస్థితులను తెలుసుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో గత 60 సంవత్సరాలుగా ఆలస్యం అయినా ఎన్నో అభివృద్ధిపనులను మోదీ ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల్లోనే పూర్తి చేసి చూపించుడని పేర్కొన్నారు. "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" అనే నినాదంతో దేశ ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బీజేపీ ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసం పెరుగుతుందని చెప్పారు

# లబ్ధిదారునికి సిఎం సహాయనిధి చెక్కు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్- మే3:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల ముఖ్యమంత్రి సహాయనిధి ని మంజూరు చేయించారు . కావున ఈరోజు బాచుపల్లి వాసులు కమ్మరి దామోదర్‌కి - రూ . 21,000/- , 131 డివిజన్ డీ నగర్ వాసులు మంగలి ఈశ్వరమ్మ రూ . -42,500/- , 130 డివిజన్ హమీద్ బస్తి వాసులు ఒంటేరు చంద్ర శేఖర్ రెడ్డి కి -రూ . 60,000/-, సూరారం వాసులు జ్యోతి కి - రూ . 60,000/- , 128 డివిజన్ చంద్ర నగర్ వాసులు బార్ల శిరీష రెడ్డి కి రూ -60,000/- , 125 డివిజన్ గాజులరామారం వాసులు గోమారం రాజి రెడ్డి కి రూ -60,000/- -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కాలనీలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నాం

■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మే 3:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ వార్డులోని కేటీఆర్ కాలనీ లోని పార్కు లో మౌళిక వసతులప్రతినిధి కల్పనపై నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో నిజాంపేట్ కార్పొరేషన్ లోని అన్ని బస్తీలలో వంద శాతం అభివృద్ధి పనులు పూర్తిచేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్ ను అభివృద్ధి చేస్తామన్నారు. అదేవిధంగా అన్ని కాలనీల మధ్య ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తూ సమీప కాలనీవాసులు వ్యాయామం చేసుకునే విధంగా, పిల్లలకు ఆటవిడుపుగా అందరికీ ఉపయోగపడేలా ఈ పార్కును అభివృద్ధి పరుస్తామన్నారు. అనంతరం బాలాజీ హిల్స్, కేటీఆర్ కాలనీ, వినాయక నగర్, గాయత్రి గార్డెన్స్, తిరుమల నగర్, బాలాజీ మెడోస్, అఖిల్య బోర్డు కాలనీ వాసులు, రాజీవ్ గాంధీ నగర్ బెరాకా పాస్టర్ అసోసియేషన్ సభ్యులు, ఆయా కాలనీలలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులు, సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, మేనేజర్ పవన్, మున్సిపల్ డిఈలు యూనిస్, వసంత, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్ర మోహన్, ఏఈ ప్రవీణ్, విద్యుత్ ఏఈ రాజు, డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ లు రవి కిరణ్, గాజుల సుజాత, రాఘవేంద్రరావు, రజిత రవికాంత్, కొలను మీనా సునీల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సమీప కాలనీలవాసులు తదితరులు పాల్గొన్నారు

# అత్తాపూర్ శ్రీచైతన్య స్కూల్లో ఎస్ఎస్‌సి ఫలితాల ప్రభంజనం

## ఘనంగా అభినందించిన పాఠశాల యాజమాన్యం

**రాజేంద్రనగర్ నవభూమి.మే 03:** ఎస్ఎస్సి వార్షిక పరీక్షల్లో అత్తాపూర్ శ్రీ చైతన్య విద్యార్థులు విజయ డంకా మ్రోగించారని పాఠశాల యాజమాన్యం తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అత్తాపూర్ శ్రీ చైతన్య కళాశాలలో శనివారం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అత్తాపూర్ బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్లో 14 మంది విద్యార్థులు పదవ తరగతిలో టాపర్ గా నిలిచారన్నారు. ఈ నేపథ్యంలో నరసింహ వైస్ ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ విద్యార్థులకు శ్రీ చైతన్య స్కూల్ లో చదువుకొని గొప్ప స్థాయికి రానున్న రోజుల్లో వెళ్లాలని వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.దృతుశ్రీ అనే విద్యార్థి మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో మేము నేర్చుకుంది క్రమశిక్షణతో పాటు తల్లిదండ్రులని గురువులని గౌరవించడం అదేవిధంగా ఉపాధ్యాయులు మాకు మంచి




చదువుతోపాటు జీవితంలో ఎలా ముందుకు కొనసాగాలనే విషయాలను కూడా కొన్నిసార్లు స్కూల్లో సమయం ఉన్న టైంలో చెప్పేవారు అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన మాటలు ఎప్పటికీ గుర్తు పెట్టుకొని రానున్న రోజుల్లో ఓ మంచి స్థాయిలో ఉంటామని గురువులని ఎప్పటికీ మరువలేమన్నారు. సమయం ఉన్నప్పుడల్లా విద్యా పాఠాలు నేర్పిన గురువులను కలిసే ప్రయత్నం కూడా చేస్తామని వారు చెప్పిన పాఠాలు తో పాటు వారికి ఎప్పుడు రుణపడి ఉంటామని విద్యార్థి దృతుశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సంజీవని హనుమాన్ దేవాలయ విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ హన్మంత్ రెడ్డి పూజలు



**కుత్బుల్లాపూర్- మే 3:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జై భైరి కాలనీ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సంజీవని హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారు.లి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎక్స్ కౌన్సిలర్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా కులగణన కాంగ్రెస్ విజయమం: యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ



**కుత్బుల్లాపూర్ - మే 3:(నవభూమి ప్రతినిధి)** దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణనను చేపట్టనున్న కేంద్ర నిర్ణయాన్ని యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నేతలు స్వాగతించారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఆలస్యంగా అయినా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలో సాధించిన గొప్ప విజయం అన్నారు.

## మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నాం: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - మే 3: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ వార్డులోని కేటీఆర్ కాలనీ లోని పార్కు లో మౌళిక వసతుల కల్పనపై నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యేకెపి.వివేకానందముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్






# ఐఎన్‌టియుసి 78ఆవిర్భావ దినోత్సవం




**కుత్బుల్లాపూర్ - మే 3:(నవభూమి ప్రతినిధి)** ఐ ఎన్ టి యు సి 78ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు కార్మికుల రాజ్యం కాంగ్రెస్తోనే సాధ్యం ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ జగదీర్ గుట్ట ఐ ఎన్ టి యు సి ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్మిక సంఘం 78వ ఆవిర్భావ వార్షికోత్సవాలను బాలాజీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ర్యాలీ నిర్వహించి జగదీర్ గుట్ట కమాన్ వద్ద ఐఎన్టీయూసీ జెండాను ఐ ఎన్ టి యు సి%అ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ఆవిష్కరించి మాట్లాడుతూ 1947 మే 3న మహాత్మ గాంధీ జవహర్లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో భారతదేశ కార్మికులకు సంఘం ఉండాల నీ స్థాపించి మొదటి జాతీయ అధ్యక్షులుగా గుల్జార్ నంద ని నిర్వహించారు స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశ వ్యవసాయ పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని



అనేకమైన కంపెనీలను చిన్న పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసి కార్మికులకు ప్రత్యేక చట్టాలు ఉండాలని 75 చట్టాలను తయారు చేసిందని భారతదేశ కార్మికుల పక్షాన ఉద్యమాలు నిర్వహించి చట్టాలు తెచ్చిందని అన్నారు 78 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న చట్టాలను బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ చట్టాలను రద్దు చేసిందని చట్టాలు నాలుగు భాగాలుగా విభజించి యజమాన్యాలకు అనుకూలంగా కార్పొరేషన్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చిందని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై భారతదేశంలోని కార్మిక సంఘాలను కలుపుకొని పోరాడుతామని అన్నారు నాలుగు కోడులు రద్దు చేసే వరకు ఉద్యమిస్తా మనీ జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తిగారు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలను కలుపుకొని ఢిల్లీలో ఆందోళన చేయనున్నమని దేశ వ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ జాతీయ ఆర్గనైజర్ కార్యదర్శి నడిమింటి నాగరాజు బాలాజీ చంద్రయ్య ఆరోగ్య రెడ్డి శ్రీధర్ రెడ్డి ర్యాలీలో పాల్గొని ఘనంగా ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు

# విద్యార్థులకు టెన్త్ క్లాస్ తొలి మెట్టు

# ఉన్నత విద్యను ప్రతి ఒక్కరు అభ్యసించాలి

■ మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మే 3 :** విద్యార్థులకు టెన్త్ క్లాస్ పాస్ కావడం తొలిమెట్టని ప్రతి ఒక్కరు ఉన్నత విద్య అభ్యసించాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి చెప్పారు . శనివారం బోయిన్పల్లి లోని మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్రివేణి స్కూల్ అల్వాల్ బ్రాంచ్ కి



చెందిన విద్యార్థులు పదవ తరగతి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనా విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపి ఉన్నత శిఖరాలు అవరోదించాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో త్రివేణి స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ సుధా , సిబ్బంది సుబ్బారావు, వెంకట్రావు, పంకజ్ కుమార్, విద్యార్థులు హర్షప్రియ 575, జశోదా 572, ప్రణవి 564, శ్రీకరన్ రెడ్డి 562 లక్ష్మి560, నందన్554 పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయం

■ పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి- నవభూమి ప్రతినిధి, మే 3:** శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా తన శాయశక్తులా కృషి చేస్తున్నానని పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ రెడ్డీస్ కాలనీ, కృష్ణసాయి ఎంక్లేవ్, జనప్రియ వెస్ట్ సిటీ, ప్రశాంత్ నగర్, న్యూ ప్రశాంత్ నగర్ కాలనీలలో రూ.2 కోట్ల 28 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టబోయే రోడ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసిపీఏసీ చైర్మన్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్



గాంధీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మర్రాపు గంగాధర్ రావు, ప్రతాప రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, కాలనీల అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్



**కుత్బుల్లాపూర్ - మే 3:(నవభూమి ప్రతినిధి)** ఇటీవల తన కాలుకు గాయమై చికిత్స పొందుతూన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని పరామర్శించిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ఈ సందర్భంగా వారి రోజువారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు

# ఎన్టీఏ-నీట్ (యూజీ) పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు

### ఎన్టీఏ-నీట్ (యూజీ) పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు

### పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్

### పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఖమ్మం నగరంలోని నీట్ పరీక్షా కేంద్రాలు ఇవే!

**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 3:** నేడు ఆదివారం ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే ఎన్టీఏ-నీట్ (యూజీ)-2025 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద మధ్యాహ్నం 12.00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**ఎన్టీఏ-నీట్ (యూజీ) పరీక్ష కేంద్రాలు ఇవే!**

1) ఎస్ ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల, ఎన్టీఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం.

2 ) ప్రభుత్వం హై స్కూల్, శాంతి నగర్, చర్చి కంపౌండ్, మిషన్ హాస్పిటల్ సమీపంలో, ఖమ్మం.

3) ప్రభుత్వ హై స్కూల్, ఎన్ఎస్పి కాలనీ, ఎన్ఎస్టి రోడ్, నిర్మల్ హృదయ్ స్కూల్ సమీపంలో, ఖమ్మం.

4) ప్రభుత్వం మహిళ డిగ్రీ కాలేజ్, రాధాకృష్ణ బ్లాక్, రైల్వే స్టేషన్, ఖమ్మం.

5) యూనివర్శిటీ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ఎన్టిఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం.

6) కేంద్రీయ విద్యాలయం, కరుణగిరి సమీపంలో, పోలేపల్లి, ఖమ్మం రూరల్.

# ఇస్కాన్ సంస్థకు ప్రభుత్వ భూమి కేటాయింపు

- **పేదల ఆకలి తీర్చడానికి భారీ కిచెన్ నిర్మాణం**
- **పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ వెంకారెడ్డి**

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మే 3:** అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) సేవా సంస్థకు గోపన్ పల్లిలో 6వేల గజాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం పరిధిలో గల గోపన్ పల్లి సర్వే నెంబర్ 31 పార్టులోని ఈ స్థలానికి శనివారం హద్దులు నిర్ణయించారు. ఈ స్థలం అప్పగింత పనులను శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్ కె.వెంకా రెడ్డి పరిశీలించారు. దేవాదాయ శాఖకు చెందిన ఈ భూమిని 11 సంవత్సరాల పాటు ఇస్కాన్ సంస్థకు లీజు కింద కేటాయించారు. శేరిలింగంపల్లి మండల సర్వేయర్ పి.జగదీశ్వర్ సర్వే జరిపి ఈ స్థలానికి హద్దులు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యచంద్ర రెడ్డి, ఇస్కాన్ సంస్థ మియాపూర్, నల్లగండ్ల శాఖల ఇంచార్జి శ్రీరామదాసు, స్థానికులు పాల్గొన్నారు.

**లక్షలాది పేదలకు అన్నదానం:**

ప్రభుత్వం కేటాయించిన ఈ ఆరు వేల గజాల స్థలంలో ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్నెస్ (ఇస్కాన్) సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదల ఆకలి తీర్చడానికి భారీ ఆధునిక వంటశాలను నిర్మించనున్నారు. ఈ కిచెన్ లో ఆధునిక సాంకేతిక యంత్రాల ద్వారా అత్యంత పరిశుభ్రతతో కూడిన



ఆహారాన్ని తయారుచేస్తారు. ఈ ఆహారాన్ని ఐదు రూపాయల క్యాంటీన్, పేద విద్యార్థులకు ఆహారంసరఫరా, అన్నదానం కార్యక్రమాలకు అందించనున్నారు. ఈ స్థలంలో రైతుల కోసం ప్రత్యేకంగా ప్రదర్శనశాల (ఫార్మర్స్ ఎక్స్పో)ను ఏర్పాటు చేయనున్నారు. రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై ఇస్కాన్ సంస్థ శిక్షణ ఇచ్చి మెళకువలు నేర్పిస్తుంది. ఆర్గానిక్ పద్ధతిలో రైతులు పండించే కూరగాయలను ఇస్కాన్ సంస్థ తగిన ధరలకు కొనుగోలు చేస్తుంది. ఈ స్థలంలో ఇస్కాన్ దేవాలయం, గోశాలను నిర్మించనున్నారు. సేవా కార్యక్రమాల నిమిత్తం స్థలం కేటాయించినందుకు ప్రభుత్వానికి, అధికారులకు ఇస్కాన్ ఇన్చార్జి శ్రీరామదాసు ధన్యవాదాలు తెలిపారు

# కుల గణనపై నరేంద్ర మోడీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

- **మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**



**కుత్బుల్లాపూర్ - మే 3:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో రాబోయే జనాభా లెక్కలలో కుల గణన చేయాలని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి నిజాంపేటలోని హనుమాన్ టెంపుల్ వద్ద పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ఏప్రిల్ 30న ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది అని రాబోయే దేశవ్యాప్త జనాభా లెక్కల్లో కుల గణన కూడా చేయాలనినిర్ణయించడంభారతదేశంలోని బీసీ ,ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులందరూకూడాస్వాగతిస్తున్నారని మనం టెక్నాలజీ యుగంలో జీవిస్తున్నప్పటికీ భారతదేశంలో కులాన్ని విస్మరించలేమని హిందూ మతంలోనే కాకుండా క్రిస్టియన్, ముస్లింలలో కూడా వివిధ కులాల ప్రస్తావన ఉండడంతో పాటుగా వాటి ద్వారా వచ్చిన రిజర్వేషన్ల ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగాలను కూడా పొందడం జరుగుతుందని భారతదేశంలో మొట్టమొదటిసారిగా 1851 ఆంగ్లేయులు పాలనలో సమగ్ర జనాభా లెక్కల సేకరణ చేపట్టడం జరిగిందని దాని తర్వాత 1931లో బ్రిటిష్ ప్రభుత్వం ప్రభుత్వ జనాభా లెక్కలు జరిగినప్పుడల్లా కుల గణన కూడా చేపట్టేవారని కానీ భారతదేశానికి



స్వాతంత్రం వచ్చాక అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ 1951 లో జన గణనలో కుల గణన అవసరం లేదని నెహ్రూ ప్రభుత్వం తీసివేయడం జరిగింది అయితే దేశవ్యాప్తంగా 1951 నుండి 2011 వరకు జనాభా లెక్కలు జరిగినప్పటికీ కుల గణన అనేది జరగలేదని ఈ కులగనను దేశంలో ఆపిందే కాంగ్రెస్ ప్రభుత్వం అయితే కేంద్రంలోని నరేంద్ర మోడీ రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత అగ్రవర్ణాలలోని పేదవారికి 10% %జుజౌ జుఎశీఅశీఎఱఅఝఱ్రీశ్రీఎ ఔఝఎవతీ ాావఝఱఅశీఅ% రిజర్వేషన్లు కల్పించి ఆదుకుంటుంటే రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తూతూ మంత్రంగా బిసి కులగనను చేసి దాదాపు 10% తగ్గించి చూపడమే కాకుండా రిజర్వేషన్లు ఎటూ తేల్చలేక రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎలక్షన్లను గత సంవత్సర కాలంగా వాయిదా వేస్తూ వస్తుందని మండిపడ్డారు దేశంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని రాష్ట్రంలో కూడా రాబోయే ఎలక్షన్లలో కమలం వికసిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార నాగరాజు, పార్లమెంట్ కొ కన్వీనర్ డాక్టర్ ఎంఆర్ఎఫ్ రాజు, బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ ముదిరాజ్ , కౌశిక్ నాయుడు కిషన్, ఈశ్వర్ లక్ష్మీ రావు, విష్ణు,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బండ్ల గూడ మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా

**రాజేంద్రనగర్, మే 3(నవభూమి) :** బండ్లగూడ జాంగిర్ మున్సిపల్ లోని ఒకటో వార్డులో గల శివ సాయి నగర్ మరియు తిరుమల హిల్స్ కాలనీ వాసులకు ఒక కోటి 30 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంజూరు చేసి మంజూరు కాపీ ఇవ్వడం జరిగింది. అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న ప్రకాష్ గౌడ్ ను కాలనీవాసులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. బీసీ రిజర్వేషన్ కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే తో మాట్లాడుతూ కాలనీవాసులు ఎల్లవేళలా తమకు అండగా ఉండాలని, ఎల్లప్పుడూ వారి సాయసాకారాలు కాలనీవాసులకు ఉండాలని, విన్నవించడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాలనీ వాసులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడకుండా, తన వంతు కృషి చేస్తానని, అభివృద్ధి పనులకు సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. బీసీ రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందడం, రాష్ట్రపతి గారికి ఆమోదం కోసం గవర్నర్ గారిని కలవడం, శుభపరిణామం అని తిరుమల హిల్స్ ప్రెసిడెంట్ నల్లగొప్పుల హరీష్ గౌడ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బండ్లగూడ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పూలపల్లి కృష్ణారెడ్డి, రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్లుసాగర్ గౌడ్ ,సురేష్ గౌడ్ మరియు మాజీ కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ , మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, రాజారాం, కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు కవయిత్రి భాగ్యలక్ష్మికి ఆహ్వానం



**ఖమ్మం, నవభూమి మే 3:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరులో ఈ నెల 10, 11 తేదీలలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 148వ ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు, సాహితి పట్టాభిషేక మహోత్సవానికి ఖమ్మం జిల్లా నుండి కవయిత్రి, రచయిత సిద్ధగాని భాగ్యలక్ష్మికి శ్రీశ్రీ కళావేదిక సంస్థ అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నుండి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా కవయిత్రి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తనను ఆహ్వానించినందుకు ఎంతో సంతోషంగా ఉందని, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## నేడు విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

**ఖమ్మం నవభూమి మే 2:** విశ్వకర్మ కమ్యూనిటీ ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లోని శ్రీశ్రీశ్రీ హొటల్లో ఆదివారం విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు వేదాస్ జిల్లా అధ్యక్షులు చిన్నోజు పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదికలో విశ్వబ్రాహ్మణులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పెళ్లి కావలసిన వధూవరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మధ్యాహ్నం 2 గంటల నుండి నిర్వహించనున్న ఈ వివాహ పరిచయ వేదికలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి స్వయంగా వధూవరులు వారి తల్లిదండ్రులు, బంధువులు అధిక సంఖ్యలో హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలోనీ విశ్వబ్రాహ్మణులు తమ పిల్లలకు అనుకూలమైన వధూ వరులకై ఈ ఆత్మీయ వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు.

## మొదలైన ఇంకుడు గుంతల తవ్వకాలను ప్రోత్సహిస్తున్న ఎంఈఓ ప్రభు దయాల్




**కొత్తగూడెం మే 3 నవభూమి ప్రతినిధి:** వర్షపు నీటి సంరక్షణ నిమిత్తం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వినూత్నంగా ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంత తవ్వించాలనే ఆదేశాలతో కొత్తగూడెం మండలంలో ఇంకుడు గుంతల నిర్మాణం మొదలై శనివారం 3 పాఠశాలల్లో నిర్మించబడినట్లు ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ తెలిపారు. కాగా, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నెహ్రూ బస్తీ పాఠశాలలో హెచ్ఎం అయిన శివప్రసాద్ స్వయంగా, స్వచ్ఛందంగా ఇంకుడు గుంత నిర్మాణాన్ని పూర్తి చేసినందున ఆయనను అభినందిస్తూ శివప్రసాద్ కి ఎంఈఓ నూతన వస్త్రాలను బహుకరించారు. పాఠశాల పట్ల తనకు ఉన్న అంకితభావానికి యంఇఒ హర్షం వ్యక్తం చేశారు

## ఉద్యోగ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న డిఏలు, పిఆర్‌సిని విడుదల చేయాలని, మంత్రి జూపల్లిని కలిసిన, టీఎస్ యుటిఎఫ్ నాయకుల

**వీపనగండ్ల మే 4 నవభూమి-** ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న డిఏలు, పిఆర్సిని విడుదల చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యటకశాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావును టీఎస్ యుటిఎఫ్ నాయకులు కోరడం జరిగింది.

# డబుల్ బెడ్ రూమ్ సమస్యలను పరిష్కరిస్తా

### ■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - మే 3:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించగా మౌళిక వసతులైన మంజీరా నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ లీకేజీ, పార్క్ నిర్మాణం, స్మశాన వాటిక, ఆర్టీసీ బస్సు సౌకర్యం, పార్క్ నిర్మాణం, లబ్ధిదారులకు నోటీసులు జారీచేయడం వంటి సమస్యలతో అనేక ఇబ్బందుకు పడుతున్నామని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే దుండిగల్, బహదూర్ పల్లి తో అనేక డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌళిక వసతులను కల్పించడంతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న లబ్ధిదారులతో పాటు ఇళ్లలోకి రాని వారికి కూడా అధికారులు వివరణ కోరుతూ నోటీసులు జారీచేస్తున్నారని, లబ్ధిదారులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరిస్తూ నోటీసులకు జవాబులు ఇవ్వాలని అన్నారు. అధికారులు కూడా లబ్ధిదారులకు నోటీసులు ఇస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మౌలిక వసతులను పూర్తి స్థాయిలో కల్పించినట్లయితే డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు ఉపయోగకరంగా ఉంటుందని, ఆ దిశగా అధికారులు పనిచేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు మౌలిక వసతుల కల్పించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, రాఘవేందర్ రావు, రజితా రవికాంత్, కొలన్ మీనా సునీల్ రెడ్డి, కో- ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, డబుల్ బెడ్ రూమ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, వాటర్ వర్క్స్ డిజిఎం చంద్ర మోహన్, టీడబ్ల్యూఎస్ ఈఈ రవీందర్, డిఈలు మారుతి, నర్సయ్య, ఏఈలు దుర్గా ప్రసాద్, కరుణాకర్, మున్సిపల్ మేనేజర్ పవన్, ఏఈ ప్రవీణ్, శానిటేషన్ ఇంచార్జ్ సుకృత, నాయకులు, కార్యకర్తలు, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తలారి రాము, ఉపాధ్యక్షుడు గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, మహేష్, ప్రసాద్,భరత్, జ్యోతిక, ప్రవీణ సుల్తానా, కుమార్ బాబు, నందిశ్వర్, జ్యోతి, విద్యా మోహన్, నాసర్ పటేల్, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఝాన్సీ, ఉపాధ్యక్షులు రవీంద్రబాబు, మరియు కార్యవర్గ సభ్యులు జయరాజ్, మొజాహిద్, రిషి స్వామి, దమయంతి, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.











## ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు





**ఖమ్మం/ముదిగొండ, నవభూమి, మే3:** శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేశారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహారీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించి, నాణ్యతతో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ కెవికె. శ్రీనివాస రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు